భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

3, అక్టోబర్ 2025, శుక్రవారం

భారత్ సమాచార్

# గుంతలు పూడ్చకుంటే నేనే పూడ్చుతా: MHPS రాష్ట్ర కార్యదర్శి నూర్




భారత్ సమాచార్.నెట్, కర్నూలు జిల్లా : ఆదోని పట్టణంలో దెబ్బతిన్న రోడ్ల కారణంగా ముఖ్యంగా రైతులు, ప్రజలు పడుతున్న కష్టాలపై MHPS రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ గట్టిగా స్పందించారు. పట్టణ రోడ్ల మరమ్మతులను తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేస్తూ, అధికారులకు ఆయన డెడ్‌లైన్‌ను విధించారు.

రైతులు తమ పంటలను రవాణా చేసే క్రమంలో పడుతున్న ఇబ్బందులను అధికారులు తక్షణమే గుర్తించి, సమస్యను పరిష్కరించాలని నూర్ అహ్మద్ డిమాండ్ చేశారు. అధికారులు ఆలస్యం చేస్తే, తానే సొంత ఖర్చుతో ఆ రోడ్ల గుంతలను పూడ్చివేస్తానని అధికారులను తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి, రోడ్ల మరమ్మతు పనులను ప్రారంభించాలని ఆయన గట్టిగా కోరారు.

## మరిన్ని కథనాలు :

ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి

© 2025 Bharath Samachar